అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 08 నవంబర్ 2023 పేజీలు : 04



# దటీజ్ సీఎం జగన్

**- కలెక్టర్ కోసం బస్సు నిలిపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి - కొద్దిసేపు టెన్షన్..టెన్షన్..**

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

పుట్టపర్తిలో మంగళవారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. సభ ముగిసిన తర్వాత సభా వేదిక కింది భాగంలో కొద్దిసేపు ఇతరులతో సీఎం ముచ్చటించాడు. అప్పటికే సభ వేదిక వద్ద నుంచి పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకు వెళ్లే బస్సులోకి కొందరు ప్రజాప్రతినిధులు ఎక్కి కూర్చున్నారు. సీఎం బస్సు బస్సు లేక కూర్చుని కొద్ది దూరం ముందుకెళ్లే సమయంలో బయట ప్రజలకు అభివాదం చేయసాగారు. ఆ సమయంలో దూరంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సీఎంకు కనిపించారు. వెంటనే సీఎం బస్సును ఆపమని డ్రైవర్‌కి చెప్తూ మరోవైపు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్‌ని పిలువండి అంటూ బస్సులో నుంచి సీఎం చేతులూపుతూ సైగ చేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు బస్సులోకి ఎక్కే వరకు ఆగి బస్సులో తన పక్క నిలబడి తర్వాతే బస్సు ముందు కదలడం చర్చనీయాంశమైంది. బస్సులో నుంచి సీఎం జగన్ సైగతో ఎవరిని పిలుస్తున్నారో బయట అర్థం కాక కొద్దిసేపు అందరూ తబ్బిబ్ అయిపోయారు.

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- నిధులు అందిస్తున్నా విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి**
**- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



సమావేశానికి హాజరైన బిజెపి శ్రేణులు

**అనంతపురం సిటీ, నవంబర్ 7 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్నదే బిజెపి ఆకాంక్ష అని అందులో భాగంగానే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను అందిస్తోందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మంగళవారం తొలుత సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించారు. అనంతరం నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసమే నిధులు విడుదల చేస్తున్నా, రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించడం లేదని విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. అయితే ఆ ఆరోపణలు వాస్తవం కాదని వెల్లడించేందుకై జిల్లాలో కేంద్రం నిధులతో చేపడుతున్న పనులను పరిశీలించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే కేంద్రం నిధులతో అనంతపురం నగరంలో జరుగుతున్న సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించడం జరిగిందన్నారు. 491 ఎకరాల్లో సెంట్రల్ యూనివర్సిటీ, రూ.711 కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో తొలిదశలో రూ.299 కోట్లతో రెండు తరగతి గదుల భవనాలు, రెండు బాలుర హాస్టల్ భవనాలు, ఒక బాలికల హాస్టల్ భవనాలు అన్ని విధాలా మౌలిక వసతులతో నిర్మి ంచడం జరుగుతోందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం భూమిని మాత్రమే ఇస్తోందని నిర్మాణం, సిబ్బంది జీతభత్యాలు వంటివన్నీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. రాష్ట్రంపై బిజెపి సీతకన్ను వేస్తోందని విపక్షాలు చేస్తున్న ్న ప్రచారం అవాస్తవమన్నారు. జిల్లా అంతటా కరువు విళయతాండవం చేస్తున్నా కొన్ని మ ండలాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో జిల్లాలో హంద్రీనీవా ద్వారా 3.45 లక్షల ఎకరాకు సాగు నీరు ఇవ్వడంతోపాటు తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నేడు ఆ నీరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, పుంగనూరుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని, వీటిపై జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి సమాధానం చ ప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతు భరోసా రూ.12500 అందిస్తామని చెప్పిన వైఎస్ జగన్ నేడు కేంద్రం అందించే రూ.6వేలతో కలిపి అందిస్తూ రైతులను మోసం చే స్తున్నారనా ్నరు. జిల్లాకొక శీతల గిడ్డంగి కట్టిస్తానన్న హామీ ఏమైందని, రూ.4వేల కోట్లతో ఏర్పాటు చేస్తానన్న, ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు, అవినీతిపై ప్రజల దృష్టి మ ళ్లించేందుకే తనపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, అలాంటి వాటికి తాను సమాధానంచెప్పాల్సి న అవసరం ఏముందని ఆమె ప్రశ్నించారు. బిజెపిని జిల్లాలో పటిష్ట పర్చడంతోపాటు ప్రజా సమస్యలపై పోరాడాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నేతలు కిరణ్‌గౌడ్, లలిత్ తోపాటు కొనకొండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులతో ప్రజలకు మంచి చేశా

**- ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉంది - ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి**



సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి



బహూకరించిన నాగలితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి



రైతుభరోసా మెగా చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఓ విప్లవాత్మకమైన మార్పులుతీసుకువచ్చి మంచి చేశామని, ఆ మంచే ప్రజాదరణగా మారి నన్ను ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం పుట్టపర్తిలో రైతుభరోసా, పిఎంకిసాన్ 5వ సంవత్సరం రెండవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మీ కుటుంబంలో మిగతా 2 లో...

# రైతుల పక్షాన పోరాడితే అరెస్టు చేస్తారా..

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్**



సిపిఐ నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పుట్టపర్తి సత్యసాయి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం సిపిఐ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన పంట నష్టాలను తద్వారా రైతుల దయనీయమైన పరిస్థితులను లిఖిత పూర్వకంగా సీఎంకు తెలియజేసేందుకు సీపీఐ జిల్లా సమితి ఛలో పుట్టపర్తి కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ నుంచి పుట్టపర్తి బయల్దేరిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జున, ఇతర నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురంలోని పుట్టపర్తి ప్రాంతానికి ఏ ముఖం పెట్టుకొని వస్తావంటూ సీఎంపై మండి పడ్డారు. జిల్లాలో 31 మండలాల్లో సత్యసాయి జిల్లాలో అన్ని మండలాల్లోను కరువు తాండవమాడుతుంటే రైతులను ఓదార్చే ప్రయత్నమైనా సీఎం జగన్ చేయలేదని విమర్శించారు. తూతూ మంత్రంగా కరువు మండలాలను ప్రకటించిన చేతులు దులుపుకున్నారని అసహనం వ్యక్తం చేశారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎకరాకు ముప్పైవేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రశ్నిస్తే కేసులు.. పోరాడితే అరెస్టులా..?

**- వచ్చే ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలో కొట్టుకొని పోవడం ఖాయం - టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**



సవితను అరెస్టు చేస్తున్న పోలీసులు



మాట్లాడుతున్న బికె.పార్థసారథి

**పెనుకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త**

ప్రశ్నిస్తే కేసులు.. పో రాడితే అరెస్టులా..? అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు వ్యతిరేకంగా పట్టణంలో సవిత ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం గో బ్యాక్, సీఎం డౌన్‌డౌన్ అంటూ నల్ల బెలూన్‌లతో ఎన్టీఆర్ సర్కిల్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రాయలసీమ ద్రోహి ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఉత్తుత్తి బటన్‌లో నొక్కడానికి జగన్‌రెడ్డి కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి పుట్టపర్తికి రావడం దుర్మార్గమన్నారు. రైతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రాయలసీమ జిల్లాలో కరువు పరిస్థితులు జగన్‌కు కనిపించడం లేదని ఆమె ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్నారని హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా సాగు, తాగునీరు మిగతా 2 లో...

# సీఎం పర్యటనతో వైకాపాలో సరికొత్త జోష్



క్రిక్కిరిసిన సభా ప్రాంగణం





**పుట్టపర్తి, నవంబర్ 07, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ మొత్తాలను రైతుల ఖాతాల్లోకి జమచేయడానికై మగళవారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తికి ముఖ్యమంత్రి విచ్చేయడంతో వైకాపా శ్రేణుల్లో సరికొత్త జోష్ మొదలైంది. ముఖ్యంగా వైకాపా శ్రేణులు అనుకున్న దానికంటే పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభలో పాల్గొనడంతో నాయకులు, కార్యకర్తలందరిలో నూతనోత్సాహాన్ని నింపింది. పుట్టపర్తి నియోజకవర్గం వ్యాప్తంగానే కాకుండా శ్రీసత్యసాయి, అనంతపురం ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి వైకాపా శ్రేణులు, మహిళలు, రైతులు, ప్రజలు అనేక వాహనాల్లో తమ అభిమాన నాయకుడిని చూడాలన్న తపనతో తండోపతండాలుగా తరలిరావడంతో శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి,ప్రశాంత్ గ్రామ్ ప్రధాన రహదారులు క్రిక్కిరిసిపోయాయి. 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి పుట్టపర్తి పర్యటన పార్టీ నూనోత్తేజాన్ని నింపింది. ముఖ్యమంత్రి పర్యటనవకు విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వివిధ శాఖల అధికారులు, పోలీసులు ఉత్తమ సేవలు అందించడంతో ముఖ్యమంత్రి సభ గ్రాండ్‌సక్సెస్ అయ్యింది. ముఖ్యంగా పోలీసులు సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున బందో బస్తు ఏర్పాట్లు చేయడమేకాకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్యను నియంత్రిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు అనునిత్యం భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ పోలీసులకు దిశానిర్దేశం చేశారు. కొంత మంది డప్పులు వాయిస్తూ ముందుకెళ్ళగా మహిళలు సైతం అలావు తొక్కుతూ ఈలలు, కేకలతో పురవీధులను హోరెత్తించారు. యువకులు ముఖ్యమంత్రి మాస్కులు ధరించి సభాప్రాంగణంలో సెల్ఫీలు దిగుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొలుత సభా వేదికపైకి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాగానే మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి దివంగత నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మహిళా ప్రజా ప్రతినిధులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్టేజ్‌పై శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద, లంబాడి నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పురవీధుల వెంబడి వైకాపా కార్యకర్తలు ఆ పార్టీ జెండాలను చేతబూని జైజగన్, జైజై జగన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నూతన శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం మిగతా 4 లో...

# పుట్టపర్తిలో సీఎం సభ గ్రౌండ్ సక్సెస్..

**- భారీ జన సమీకరణ - సీఎం ప్రసంగానికి ఈలలు, కేకలు**
**- వైసీపీ శ్రేణులకు ఉత్సాహాన్నిచ్చిన సభ - టిడిపి, జనసేన, సిపిఐ నేతల హౌస్ అరెస్టులు**



సభకు హాజరైన జనం

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భృాగంగా రైతు భరోసా, పియం.కిసాన్ పథకం ద్వారా నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పుట్టపర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని వై జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సీఎం సభ గ్రాండ్ సక్సెస్ సభకు భారీ ఎత్తున జనం తరలిరావడం ఒకే అయితే సభలో సీఎం ప్రసంగానికి జనం నుంచి మంచి స్పందన రావడం చెప్పుకోదగ్గ అంశం. చంద్రబాబు నేతృత్వంలో టిడిపి ప్రభుత్వానికి వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వ పాలన గురించి, తేడాల గురించి చెప్పినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఎం ప్రసంగంలో పలు సార్లు ఈ లలు, కేకలు వేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం లాంటివి చేశారు. సభకు జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో సభ జనంతో కిక్కిరిసిపోయింది. విమానాశ్రయం నుంచి మిగతా 2 లో...

## సూపర్ సిక్స్ పథకాలను అనూహ్య స్పందన

- 14, 15 వార్డుల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

తేదేపా సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని తేదేపా శ్రేణులు పేర్కొన్నారు. మంగళవారం 14, 15 వార్డుల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అర్బన్ టిడిపి నాయకులు బంగి నాగ, ముక్తియార్, పోతుల లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో లాక్కుంటున్నాడని, ప్రస్తుత ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు. తేదేపాతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క ఆకర్ల రఘు, మేడమనెమ్మ, శ్రీవర్ధన్, ర ఆప్తాడు రంగా, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మోడీది వినాశకర పాలన : సిపిఎం నేతలు



ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

మోడీ హయాంలో దేశంలో వినాశకర పాలన సాగుతుందని సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి విమర్శించారు. మంగళవారం ప్రజా రక్షణ భేరిలో భాగంగా పాతూరులో సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచార సందర్భంగా నగర కార్యదర్శి వి.రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయక ధరలను అదుపు చేయక రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, కరెంటు చార్జీలను, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన మోడీని సాగనంపుతామని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని కేంద్రం దగ్గర చర్చించకుండా రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పించుకో కుండా కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నాడని కేంద్ర ప్రభుత్వం ఏం చెప్తే అది తూచా తప్పకుండా రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రజల యొక్క ఆర్థిక స్థితిని దిగజారుస్తున్నారని కరెంటు చార్జీలను విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలను పరిష్కారం చూపకుండా కేంద్రాన్ని విమర్శించకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా చూపడం జరుగుతుందని రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా విమర్శించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ రాజకీయ పార్టీ విధానాలకు ప్రత్యామ్నాయంగా సిపిఎం పార్టీ రాజకీయ విధానాలను ప్రజలకు వివరిస్తూ నవంబర్ 15వ తేదిన విజయవాడలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఆ విధంగా సిపిఎం పార్టీని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముస్కిన్, వెంకటనారాయణ, నగర కమిటీ సభ్యులు ఎరిస్వామి, బాలకృష్ణ, శివ, భాస్కర్, నాగరాజు, పెన్నా, ఓబులేసు, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, తిరుపాలు పాల్గొన్నారు.

## దూదేకుల కులస్థులందరిని కులగణనలో నమోదు చేయించాలి

- రాష్ట్ర దూదేకుల సంఘ గౌరవ అధ్యక్షురాలు రమిజా బేగం.



నూర్‌బాష దూదేకుల ముస్లీం సంఘ సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్న రమిజా బేగం

అనంతపురం రూరల్,నవంబర్07ప్రభాతవార్త:

రాష్ట్రంలోని దూదేకుల కులస్థులందరిని కులగణనలో నమోదు చేయించాలని రాష్ట్ర దూదేకుల సంఘ గౌరవ అధ్యక్షురాలు రమిజా బేగం,రాష్ట్ర కమిటీ గౌరవ సలహదారులు కనుముక్కల ఖాసీం,జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్ సాహెబ్‌లు నూర్ బాష దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘ సభ్యులకు,కులస్థులకు తెలియజేశారు.మంగళవారం నూర్‌బాష దూదేకుల సంక్షేమ సంఘ కార్యాలయంలో వారు జిల్లాలోని దూదేకుల నూర్‌బాష సంక్షేమ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన మన హక్కుల సాధనకు వజ్రయుధములాంటీదని కావున రాష్ట్రంలోని దూదేకుల కులస్థులందరిని కులగణనలో చేర్పించే విధంగా సంఘ నాయకులు పాటుపడాలన్నారు. అదే విధంగా కులగణనలో ఇండియన్ ముస్లీం దూదేకుల బిసి.బి వరుస నెంబర్5లోన నమోదు చేయించాలన్నారు.షేక్ అనే ఇంటీ పేరున్న దూదేకులను బిసి.బి వరుస నెంబరు 5లో చేర్పించుటకు సంఘ నాయకులు గట్టీగా కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టే సమయంలో దూదేకులు జాగ్రత వహించాలన్నారు.ఈ సమావేంలో జిల్లా నూర్‌బాష,దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం నాయకులు,దూదేకుల కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పురందేశ్వరిని కలిసిన కొనకోండ్ల రాజేష్

అనంతపురం రూరల్,నవంబర్07ప్రభాతవార్త



పురందేశ్వరికి పుష్పగుచ్చాం అందజేసిన కొనకోండ్ల రాజేష్

అనంత జిల్లాకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కెటీఆర్ ఫంక్షన్ హలులో మంగళ వారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మర్యాద పూర్వకంగా కలసి అమెకు పుష్ప గుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఉరవకొండ నియోజకవర్గం లోని వివిధ సమస్యలను, రైతులు, ప్రజలు ఎదుర్కోంటున్న ఇబ్బంది లను అదే విధంగా ఉరవకొండ నియోజకవర్గంలోని బిజెపి నాయకులపై అధికార పార్టీ నేతలు పెడుతున్న అక్రమ కేసులను ఆయన ఆమెకు వివరించారు.

## జిల్లా వ్యాప్తంగా దిశ యాప్ స్పెషల్ డ్రైవ్

అనంతపురం, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మంగళవారం దిశ యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్లు, కూడళ్లు, రద్దీ ప్రదేశాలు, వాహనాల్లో వెళ్తున్న ప్రయాణికులు, కాలనీలు, ఇలా అన్ని చోట్ల దివ ఎస్ఓఎస్ డౌన్లోడ్స్, రిజిస్ట్రేషన్లు నిర్వ హించారు. కింది స్థాయి పోలీసు సిబ్బంది మొదలు పోలీసు అధి కారులు అందరూ నిమగ్నమయ్యారు.



దిశ యాప్ గురించి వివరిస్తున్న పోలీసులు

## పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళండి

- దిశానిర్దేశం చేసిన జగన్మోహన్‌రెడ్డి

- పుట్టపర్తిలో జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పామిడి వీరా

పామిడి, నవంబర్ 07 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పామిడి వీరాంజనేయులు

రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆపార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైఎస్ఆర్ రైతు భరోసా 2వ విడత నిధులను విడుదల చేయటంలో బాగంగా మంగళ వారం పుట్టపర్తికి విచ్చేసిన ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డిని వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు కలిశారు. బాగున్నావా వీరా అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలుకరించగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటం.. పార్టీ నిర్మాణం.. రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపుకు తీసుకుంటున్న చర్యలను పామిడి వీరా ఆయనకు వివరించారు. జిల్లాలో పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్న జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకించి గుంతకల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో సహా శ్రేణులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధిస్తున్న ప్రగతిని ప్రజలకు తెలియజేయాలని సూచించటం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మాణం చేస్తూనే ప్రజలతో మమేకం కావాలంటూ రాబోవు ఎన్నికల్లో అనుసరించ చాల్సి న విధివిధానాలను వివరించినట్లు పామిడి వీరాంజనేయులు తెలియజేశారు.

### జగన్‌ను తిరిగి సిఎంగా చేయటానికి సైనికుడిలా పోరాడుతా

జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయటానికి సైనికుడిలా పోరాడు తానని వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులు పేర్కొన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజా భ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నేను ఎప్పటికీ వైసీపీకి విధేయుడనేనని పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూనే జగనో ్మహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు సైనికుడిలా పోరాడుతానని ఆయన వెల్లడించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం



భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం నవంబర్ 7 ప్రభాతవార్త

జగన్ పరిపాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకున్నది రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదు,చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.2024లో జరుగు ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టనున్నది,రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు పరిపాలన కోరుకుంటున్నారని శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని దండువారిపల్లి గ్రామంలో బాబుతో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లడుతూ తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికీ ఏడాదికి రూ,15000 లు,ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 ల రూపాయలు,దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతకు ప్రతి రైతుకు ఏటా రూ,20,000లు ఆర్థిక సహాయం, యువగళం 20లక్షల మంది యువతకు ఉపాధి,నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి,ఇంటింటికీ తాగునీరు, తదితర పథ కాలను అందుబాటులోకి తీసుకరానున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పసు పుల హనుమంతురెడ్డి,మాజి టిడిపి మండల కన్వీనరు బండి ఆదినారాయణ, జొన్నరామయ్య,రాము,గోవిందురెడ్డి,వసంత,రామక్రిష్ణరెడ్డి, తలారిరంగయ్య ఓబులపతి,రవీంద్ర,నాగార్జున,మాజి డీలరు జింకా శివా, రామచంద్ర తోపాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిసి అభయాన్ పథకంపై అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

ఘర్ ఘర్ కెసిసి అభయాన్ పథకంపై రాచానపల్లి సహకార సంఘం పరిధిలోని రైతులకు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి సొసైటీ అధ్యక్షుడు గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతికి రైతుల అభివృద్ధికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా తమ సొసైటీ పనిచేస్తుందని ప్రతి ఒక్క సభ్యుడు తమ కెవైసి ఖాతాను ఆధునీకరించుకోవాలని కోరారు. పిఎం కిసాన్ లబ్దిదారుల్లో కెసిసి లేనిచో సత్వరమే కెసిసి ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నాబార్డ్ ఆదేశాల మేరకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని ఏడిసిసి బ్యాంకు మొదటి రోడ్డు బ్రాంచ్ సుజాత తెలిపారు. సొసైటీ ఆధ్వర ్యంలో జనరిక్ మందుల దుకాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని సొసైటీ అధ్యక్షులు జయకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆదినారాయణ, సిఇఓ శ్రీనివాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌రాజును అభినందించిన నారా లోకేష్

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త



నారా లోకేష్‌తో ఎంఎస్.రాజు

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు చేపట్టిన ప్రజా స్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర అనంతపురం జిల్లా నుంచి మంగళగిరి, డా.బిఆర్.విగ్రహం వరకు పూర్తి చేసుకుని అనంతరం టిడిపి కేంద్ర కార్యాలయంలో దళితుల సమ్మేళన సభను విజయవంతం చేసిన సందర్భంగా మంగళవారం టిడిపి జాతీయ కార్యదర్శి నారా లో కేష్‌ను కలవడంతో ఆయన అభినందించినట్లు ఎంఎస్.రాజు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

- జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

అనంతపురం, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి



సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న ఎస్పీ అన్బురాజన్

జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుత ప్రస్తుత పరిస్థితుల్లో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి డబ్బులు దోచుకోవడం, లోన్ యాప్ ఆశ పెట్టి నిలువునా ముంచడం, ఉద్యోగం పేరున మోసం చేయడం, ఇన్సు రెన్స్ సంస్థలు, అధికారులమంటూ పరిహారం పేరున డబ్బులు దండుకోవడం ఇలా చాలా రకాల సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హనీ ట్రాప్‌తో మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ఎక్కువగా అమ్మాయిల పేరుతో, ఫొటోలతో సోషల్ మీడియాలో ఖాతాలు తెరుస్తారని అన్నారు. అనంతరం టార్గెట్ చేసిన వ్యక్తులను ఫాలో కావడం ప్రారంభించి స్నేహం, ప్రేమ అంటూ మోసం చేస్తారన్నారు. ఫొటోలను మార్ఫింగ్ చేసి చాటింగ్‌లను బహిర్గతం చేస్తామని బెదిరిస్తారని అన్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

- డా.కొండయ్య



సైంటిఫిక్ టెంపర్ డే క్యాంపెన్ సదస్సును నిర్వహిస్తున్న దృశ్యాలు



అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

విద్యార్థులు ఇప్పటి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని దాని ద్వారా మూఢ విశ్వాసాలని లేని సమాజాన్ని నిర్మించుకోవచ్చని జనరల్ సర్జన్ డాక్టర్ కొండయ్య తెలిపారు. మంగళవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో గిరిజన గురుకుల పాఠశాలలో సైంటిఫిక్ టెంపర్ డే క్యాంపెన్ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు సివి.రామన్ జయంతి శాస్త్ర విజ్ఞాన రంగంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి, భారతరత్న అందుకొన్న వ్యక్తి అని తెలిపారు. అదే విధంగా మానవుని ప్రగతి శాస్త్ర విజ్ఞానం. అభివృద్ధిలో కనపడుతుందని కావున పాలకులు శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నేటి సమాజంలోని పాలకులు నిజమైన శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి కాకుండా యంటీ సైన్స్, సూడో సైన్స్‌కు ప్రాధాన్యత నిస్తున్నాయని జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షురాలు డా.పి.ప్రసూన తెలియజేశారు. మేడం క్యూరీ జన్మించిన రోజు కూడా ఈరోజేనని ఎన్నో అడ్డంకులు దాటుకొని ఫిజిక్స్, కెమిస్ట్రీ రెండిటిలో నోబెల్ బహుమతి మొదటి మహిళ ఆమెనేనని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో సైన్స్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నగరంలో నేటి నుంచి ఫిబ్రవరి 28, 2024వరకు సైన్స్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ అర్జున్ నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జెవివి నగర నాయకులు విజయలక్ష్మి, గాంగేనాయక్, రామిరెడ్డి, వీరరాజు, లక్ష్మినారాయణ, ప్రసాద్‌రెడ్డి, ప్రసాద్, నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారుకి వినతిపత్రం సమర్పణ



తహశీల్దారు ముని వెలుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త

ఉపాధిహామీ పనులు 200 రోజులు కల్పించి, రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఉదారంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. అక్టోబర్ 31వ తేది హడావుడిగా కరువు మండలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే సహాయ చర్యలను చేపట్టకుండా, కరువు ప్రకటనతో రైతులలో విశ్వాసం కలదు. కావున వేరుశనగ, కంది తదితర పంటలకు ఎకరానికి రూ.50వేలు, మిరప పంటకు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి, వలసలను నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 200 రోజులు పని, రోజుకు రూ.600ల వేతనం ఇవ్వాలి, పంట సాగు చేసిన కౌలు రైతులకే, పంటనష్ట పరిహారం ఇవ్వాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాప్తాడు మండలం పోతలయ్య నాయకులు బి.చంద్రశేఖర్‌రెడ్డి సుబ్బిరెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

## పురందేశ్వరిని కలిసిన మచ్చా ఆదిశేషారెడ్డి

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త



జిల్లా పర్యటనలో ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురం దేశ్వరి మంగళ వారం కిసాన్ మో ర్చా జిల్లా కార్యదర్శి మచ్చా ఆదిశేషారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రాప్తాడు అసెంబ్లీలో పార్టీ పరిస్థితిపై ఆమె చర్చించారు. రాప్తాడు అసెంబ్లీ పర్యటనకు రావాల్సిందిగా పురందేశ్వరిని కోరినట్లు ఆదిశేషారెడ్డి తెలిపారు.

## వైఎస్ జగన్ ప్రజాసంకల్ప పాదయాత్ర ఓ చరిత్ర

- 2024 ఎన్నికలల్లో వైసిపిదే గెలుపు,

- కట్టకిందపల్లి వైకాపా నాయకుడు బొనగిరి వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్,నవంబర్07ప్రభాతవార్త:



వైఎస్ జగన్‌తో బొనగిరి వరప్రసాద్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఓ చరిత్ర అన్ని అనంత రూరల్‌మండలం కట్టకిందపల్లి వైకాపా నాయకుడు బొనగిరి వరప్రసాద్‌రెడ్డి పేర్కొ న్నారు. సీఎంజగన్ ప్రజాసంకల్ప పాద యాత్ర చేపట్టీ ఆరేళ్ల పూర్తి కావడంతో పాదయాత్రలోరాష్ట్ర ప్రజలకుఇచ్చిన హామీలలో ఏడాది కాలంలోనే 90 శాతం అమలుచేసి ప్రజలందరికి ప్రభుత్వంఅనేక సంక్షేమ పథకాలు అందిస్తు జగన్‌పాలన ప్రజాసంక్షేమమే అనే ధ్యేయంతోముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వంకుల, మత, పార్టీబేదాలులేకుండా ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించడం జరుగు తుందన్నారు. వైకాపా ప్రభుత్వంరాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుండంతో జగన్‌పాలన దేశానికిఆదర్శంగా నిలవడం జరుగుతుందన్నారు. సిఎం జగన్ కరోనాకష్ట కాలంలోకూడా ప్రజలకు,రైతులకు ఇచ్చినహామీలను అమలు చేసి రాష్ట్రాని సంక్షేమబాటలో నడిపించడం ఎంతో సంతోషదాయకమన్నారు. జగన్ పాలనను చూచి ఓర్వలేక టిడిపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడం జరుగుతుందన్నారు. టిడిపివారు ఎన్ని అసత్య ఆరోపణలుచేసిన ప్రజలువారి మాటలు నమ్మేపోదిషను లోలేరన్నారు. ఇప్పటికైన పతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలుమాని రాష్ట్ర అభివృద్ధి లోపాలు పంచు కోవాలన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటికే చేరవేస్తూ చరిత్రను సిఎం జగన్ సృష్టిస్తున్నారన్నారు. ప్రజల అభివృద్ధి కోసం సిఎం జగన్ కృషి చేస్తుంటే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మాత్రం కుటీల రాజకీయాలతో అడ్డుపడతూ ప్రజలకు తీవ్ర నష్టం చేయడం జరుగు తుందని ఆయన ధ్వజమెత్తారు.పతిపక్షలు ఎన్ని అడ్డకుంకులు సృష్టించిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం జగన్ నెరవేర్చుతారన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికలల్లో మళ్ళీ వైసిపినే అత్యధిక మెజార్టీతో 175 స్థానాలు గెలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి కావడం ఖచ్చితంగా జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆయుర్వేద వైద్యం పితామహులు ధన్వంతరీ

- ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి



డ్వాక్రా మహిళలతో ర్యాలీ చేస్తున్న డాక్టర్ కృష్ణవేణి, యోగా శిక్షకురాలు సంధ్య

పామిడి, నవంబర్ 07 ప్రభాతవార్త

ఆయుర్వేద వైద్యశాస్త్రానికి మూలపురుషుడైన ధన్వంతరీ ఆయుర్వేద పితామహులుగా ప్రఖ్యాతి సాధించారని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి పేర్కొన్నారు. ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ చేపట్టిన డ్వాక్రా మహిళలు గాయత్రీకాలనీలోని మెప్మా భవనం నందు ధన్వంతరీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఆధునిక కాలంలో అత్యంత పురాతనమైన వైద్యవ్యవస్థగా ఆయుర్వేద వైద్యం పరిగణింపబడుతోందని తెలిపారు. ఆయుర్వేదం మానవాళి యొక్క ఆసలైన ఆరోగ్య సంరక్షణ సంప్రదాయం అంటూ ఆయుర్వేద వైద్యానికి ధన్వంతరీని దైవిక ప్రచారకుడిగా భావిస్తారని, వ్యాధి నిరావరణ, ఆరోగ్యాన్ని పెంపొందించటం ఆయుర్వేదం లక్ష్యం అన్నారు. ఆయుర్వేద వైద్యవిధానాన్ని జాతీయ చేయటానికి ధన్వంతరీ జయంతి రోజున ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం 2016 నుండి జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. యోగా శిక్షకురాలు సంధ్య మాట్లాడుతూ యోగా మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తీర్చిదిద్దుతుందని అందువల్ల ప్రతిఒక్కరూ యోగా చేయాలని సూచించారు. యోగా చేయటం ద్వార కలిగే ప్రయోజనాలను వివరిస్తూ డ్వాక్రా మహిళల చేత యోగాసనాలను వేయించారు. అనంతరం ఆయు ర్వేద వైద్యశిభిరాన్ని మందులను పంపిణీ చేస్తూ ఆయుర్వేద వైద్యం దాని ఉపయోగాలపై అవగాహణ కల్పించారు. ఈకార్య క్రమంలో మెపా ్మ టిఎంసీ చంద్రశేఖర్, ఆర్పీలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి టపాసులు విక్రయించాలి

అనంతపురం, నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటిస్తూ టపాసులు విక్రయించాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశించారు. దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేట ప్పుడు ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లో ఎక్కడైన టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నట్లయితే 94407 96800 లేదా 100 నెంబరుకు ఫోన్ చేసి చెప్పాలన్నారు.


## ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమేమనగా, నా క్లయింటు అయినటువంటి P.Pedda Mallesu S/o P.Ramanna తన ఆస్తికి సంబంధించినటువంటి ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 6645/1997 పోగొట్టుకొని యున్నారు. ఆయన అనంతపురం పట్టణం నందు సదరి దస్తావేజు తీసుకొని వెళ్ళుచుండగా తెలియని పరిస్థితి యందు పోగొట్టుకొనియున్నారు. సదరి దస్తావేజు మహారాజశ్రీ సబ్ రిజిస్ట్రార్, అనంతపురం నందు రిజిస్టర్ అయి ఉన్నది. ఇందుకు సంబంధించి, నా క్లయింటు 25.10.2023 తేదీ నందు Missing Lost Documents పరిధిలో Mee Seva ద్వారా Complaint ఇచ్చియున్నారు. ఇప్పుడు నా క్లయింటు సదరి దస్తావేజు నకలును జతపరచి తన ఆస్తికి సంబంధించిన పత్రముపై Chola Mandalam Investment & Finance Company Limited (CIFCL), Anantapur బ్రాంచి నందు లోన్ కొరకు దరఖాస్తు చేసి యున్నారు. సదరి షెడ్యూలు దాఖలా ఆస్తిపై మరియు ఈ విషయం పై ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన వారం (7) రోజులలోపు నన్ను గానీ నా క్లయంటుని గానీ సంప్రదించగలరు.

**SCHEDULE**

అనంతపురం R.D. & S.R.D. రూరల్ ఎస్.ఆర్.డి., రాప్తాడు గ్రామ పొలం మరియు ప్రసన్నాయపల్లి పంచాయతి ఏరియా, Sy.No.76/2, A.C. 0.03 cents, Plot no: 52, East : Road, South: Road, West : Plot sold by Adiseshaiah, North : Plot No: 51 ఇట్లు

J.ABHILASH, Advocate
Anantapur, Mob: 9182247141


## పేదవాడి గుడిసె అంటే చులకన

- పేదలు వేసుకున్న ఇల్లును కూల్చి వేత - 90 ఎకరాల భూమిని పెద్దలు కబ్జా చేసినా పట్టించుకోని ప్రభుత్వం

- పేదలు వేసుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలి ఇవ్వాలి - గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగభూషణం డిమాండ్

గార్లదిన్నె, నవంబర్ 7 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో ప్రభుత్వ స్థలంలో గత నాలుగు సంవత్సరాలుగా 150 మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ భూమి నుంచి పేదలను ఖాళీ చేయించకుండా హై కోర్టు నుంచి డబ్ల్యూసి నెంబర్ 39328/2022 రిజిస్ట్రేషన్ నెంబర్ 29532/2022 రిట్ వేయడం జరిగింది. ఈ స్థలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలను తొలగించరాదని హై క ఓ ర్టు కూడా ఆర్డర్ కూడా ఇచ్చింది. కానీ నెంబర్ 1న రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పోలీసులు కలసి జెసిబిలతో పేదల గుడిసెలను అతి దారుణంగా తొలగించారు. పేదలను నిరాశ్రయం చేశారు. రాబందు లాంటి పెద్దలు కోట్ల విలువ చేసేటువంటి భూములను కబ్జా చేసినా కూడా పట్టించుకోని ప్రభుత్వం పేదవాడు జానడు జాగా క ఓసం నీడ ఉండడానికి వేసుకున్న గుడిసెలను తొలగించడం న్యాయమా అని గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగభూషణం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ నాగభూషణం మాట్లాడుతూ.. తొలగించిన పేదలందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య మీద కమ్యూనిస్టు పార్టీలు ప్రజా సంఘాలు ప్రశ్నించిన వారిపై పోలీసులు వ్యవహరించిన తీరు సరైంది కాదని ఆయన విమర్శించారు. కబ్జాకు గురైన భూములన్నింటినీ సర్వే చేయించి ప్రభుత్వం ఆవేదన పరుచుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు గ్రామాలలో నిరుపేదలను గుర్తించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చుంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేదని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన కనీసం ఉండటానికి ఇల్లు లేని పరిస్థితి నేటికి కొనసాగుతుందంటే ప్రజలందరూ అర్థం చేసుకొని ఉద్యమాల ద్వారానే సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ అధికారులు వెంటనే స్థలాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.

04ATP13_04ATP13.qxd 07-11-2023 PM 10:40 Page 1



## పుట్టపర్తిలో సీఎం జగన్‌కు జర్నలిస్టుల సన్మానం



సీఎం జగన్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ఇటీవల వైసీపీ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకోవడంతో పుట్టపర్తి పర్యటనలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు జ్ఞాపికను అందజేసి శాలువాతో జర్నలిస్టులు సత్కరించారు. పుట్టర్తిలో సభ ముగిసిన అక్కడి నుంచి ఎయిర్‌పోర్టుకు వె ళ్లేందుకు బస్సు వద్దకు సీఎం బయల్దేరుతున్న సమయంలో సీఎంను జర్నలిస్టులు శివారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి), కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి (అనంతభూమి), నివాసులు (ఎన్టీవి), నరేష్ (టివి9), సాయినాథ్‌రెడ్డి (వైఎస్‌ఆర్ టివి) కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర పాఠశాల విద్యా ప్రభుత్వ సలహాదారుడు సాంబశివారెడ్డి కూడా పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభలకు గోనుగుంట్ల వితరణ



నగదు అందజేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త**

ఈ నెల 11 హైదరాబాద్‌లో జరగబోవు మాదిగల విశ్వరూప మహాసభల నిర్వహణకు ధర్మవరం మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.50వేల ఆర్థిక సాయం చేశారు. మంగళవారం అనంతపురంలోని తన కార్యాలయంలో కలిసిన మహాసభల నిర్వాహకులకు ఆయన నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు గోనుగుంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తుంపర్తి పరమేష్‌తోపాటు ఎంఇఎఫ్‌ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలగుండెల్లో వైఎస్‌ఆర్ సజీవంగా ఉన్నారు

**- అభివృద్ధికి మారుపేరు వైసిపి ప్రభుత్వం - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



సభలో మాట్లాడుతున్న పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం),నవంబర్ 07, ప్రభాతవార్త**

దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనందరికీదూరమైన ప్రజల గుండెల్లో ఇంకా సజీవంగా ఉన్నారని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అందించాల్సిన రైతుభరోసా, పిఎం కిసాన్ పథకం నిధులు బటన్ నొక్కి ప్రారంబించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించబడ్డ అంశం పుట్టపర్తికేంద్రంగా జిల్లాను ప్రకటించడం ఒక వరమన్నారు. సత్యసాయి బాబా నడయాడిన ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ముఖ్యమంత్రి ప్రకటించడం ముదావాహమన్నారు. గతంలో కరువు కారణంగా గంజి కేంద్రాల వద్ద ప్రజలు ఎదురుచూసిన సందర్భాలు ఉన్నాయని, వలసలు వెళ్ళిన సందర్భాలు ఉన్నాయని, వీటిని నిర్మూలించేందుకు ప్రజలకు, రైతులకు మంచి చేయడానికి, అభివృద్ధికి మారుపేరు జగన్ అనేదానికి నిదర్శం అన్నమాట నిలబెట్టుకుంటూ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోకవర్గంలోని 193 చెరువులకు నీరందించడానికై జీవో నెంబర్ 36తో రూ.844కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, అలాగే నియోజకవర్గంలో ముదిగుబ్బ నుండి కోడూరుచెక్‌పోస్టు వరకు ఎన్‌హెచ్ 342 నాలుగులైన్ల రహదారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ముద్దనూరు నుండి హిందూపురం వరకు రూ.1750 కోట్లతో బెంగుళూరు నుండి మెరిమెళ్ళవరకు వయా పుట్టపర్తి,పులివెందుల మీదుగా 18 వేల కోట్లతో నాలుగు లైన్ల రహదారిని ఏర్పాటుచేయడంతో పాటు పుట్టపర్తి నియోజకవర్గంలో 26 వేల పక్కాగృహాలు 750 కోట్లతో నిర్మాణాలు చేపట్టారని, అంతేకాకుండా నియోజకవర్గంకు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ ద్వారా మూడు టిఎంసిల నీటిని అందజేయడం నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమడగూరు ప్రాంతంలో ఫారంఫండ్ గుంతలను త్రవ్వి రేయిన్ గన్నుల సహాయంతో నీటిని ఎగిరించి 450 కోట్లు మింగేశారని ఆరోపించారు. బాబు వచ్చాడంటే.. కరువు వచ్చినట్లేనని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత మాజీ ఎమ్మెల్యే తమ పార్టీ వారికి సిఎంని, ఎమ్మెల్యేలలను ఎత్తిపొడుస్తూ తిట్టిపోయడమేపనిగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోక కొన్ని రహదారులు నిలిచిపోయిన తరుణంలో వాటిని పూర్తి చేసేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నిధులు విడుదల చేయాల్సిందిగా కోరగా, 31 రహదారులకుగాను రూ.35 కోట్లను విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి పర్యటనతో ఒరిగిందేంటి?

**-మాజీ మంత్రి పల్లె విమర్శ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి, నవంబర్ 07, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం తొలిసారిగా పర్యటించడం మూలంగా జిల్లాకు ఏమి ఒరిగిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ, కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ముఖ్యమంత్రి ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారని, కేవలం బటన్ నొక్కడానికి ముఖ్యమంత్రి పుట్టపర్తి పర్యటించాల్సిన అవసరం లేదన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు ముఖ్యమంత్రి పర్యటిస్తుండడంతో ఏదో మేలుజరుగుతుందని ప్రజలు పెద్దఎత్తున విచ్చేశారని, అయితే చివరకు ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. జిల్లాలో మౌళిక వసతుల కొరకు నిధులువిడుదల చేయకపోవడం దారణమని, సత్యసాయి బాబా నెలకొల్పిన భవనాల్లో 74 శాఖలకు చెందిన కార్యాలయాలు నిర్వహిస్తున్నారని, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కోట్లు ఖర్చుపెట్టి విద్యార్థులకు రాగిజావ అందిస్తోందని, దీంతో పాటు అత్యంత ఖరీదైన వైద్యం, విద్య, త్రాగునీరు అందిస్తున్న సత్యసాయి బాబా జయంతి వేడుకలు ఈ నెల 23వ తేదిన నిర్వహిస్తున్నారని, వాటికి కనీసం నిధులు విడుదల చేయడంలేదన్నారు. దీన్ని బట్టి గమనిస్తే సత్యసాయి బాబాపై భక్తిభావం ఏమేరకు ఉందో అర్థమౌతుందన్నారు. అధికారంలోకి వచ్చి 53 నెలలు గడుస్తున్నప్పటికీ సభలు సమావేశాల్లో 193 చెరువులకు నీరు అందిస్తున్నామని ప్రగల్భాలు పలికిన స్థానిక ఎమ్మెల్యే నేటికి పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. రైతుల ఖాతాల్లోకి రూ.2 వేలు జమచేయడానికి తాడేపల్లి నుండి కోట్లు ఖర్చుపెట్టి పుట్టపర్తికి వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. జిల్లాలో 32 మండలాలు ఉంటే 21 మండలాలనే కరువు మండలాలుగా గుర్తించారని, మిగిలిన 11 మండలాలను ఎందుకు ప్రకటించలేదో తెలియజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు వెచ్చించిరహదారలు నిర్మిస్తుంటేతాము రహదారులను నిర్మిస్తున్నామంటూగొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. హంద్రీనివా సుజల స్రవంతి గురించి వైఎస ఆర్‌సిపికి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. నందమూరి తారకరామారావు హంద్రీనివా ప్రారంభిస్తే దానిని చంద్రబాబు పూర్తి చేశారన్నారు. కియా నిర్మించి వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తే, వైకాపా అధికారంలోకి రాగానే కియా అనుబంధ సంస్థలను వెల్లగొట్టిన ఘనత దక్కించుకుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ సభ సొంతం ప్రతిపక్షాలను, పత్రికలను విమర్శించేందుకే ఎక్కువ సమయం కేటాయించారని, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అక్కడ ముఖ్యమంత్రి పర్యటన మొత్తం డేరాలు, పరదాల మధ్యేసాగిందని, పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలను బలవంతంగా అణగదొక్కేందుకు కుట్రపన్నుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలే వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## ముఖ్యమంత్రికి ఘనస్వాగతం







ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఆర్.జె.రత్నాకర్,

**పుట్టపర్తిరూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త**

వైఎస్‌ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పతకం ద్వారా నిధులు విడుదల చేసేందుకు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపరి ్తకి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు ఘనస్వాగతం లభిచింది. ముఖ్యమంత్రి ఉదయం 10: 28 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకన్నారు. అక్కడి నుండి సభాసథలానికి బయలుదేరి వెళ్ళినముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభా స్థలంలో దివంగత మాజీముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మహిళా ప్రజా ప్రతినిధులతో కలసి జ్యోతి ప్రతిజ్వలన చేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభావేదికపై ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, వెంగళమ్మచెరువుకు చెందిన రైతు ప్రసంగించగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను ప్రజలను ఉద్దేశించి తమ ప్రసంగం వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బటన్ నొక్కి రైతుల ఖాతాలలో వైఎస్‌ఆర్ రైతుభరోసా, పిఎంకిసాన్ మొత్తాలను జమచేసే కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం రైతులకు మెగా చెక్‌పే పంపిణీ చేయడం జరిగింది. తిరిగి ముఖ్యమంత్రి మధ్యాహ్నం 01:00 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకొని గన్నవరం విమానాశ్రయంకు బయలుదేరి వెళ్ళారు. ముఖ్యమంత్రి బయలుదేరి వెళుతున్న సమయంలో వివిధ వర్గాల ప్రజల సమస్యలను సావదానంగా ఆలకించి వారి సమస్యలను తెలుసుకొని వినతులు స్వీకరించారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు స్థానిక కలెక్టరేట్ లోని స్పందనసమావేశ మందిరంలో బాదితుల సమస్యలకు అవసరమైన రూ.5.50 లక్షల మొత్తాలను చెక్కుల రూపంలో వారి వారి జబ్బులకు అవసరమైన మందుల కొనుగోలు నిమిత్తం మంజూరు చేశారు. ముఖ్యమంత్రికి స్వాగతం, వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్మిక,ఉపాధి, పరిశ్రమల శాఖమంత్రి, శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖమంత్రి ఉషశ్రీచరణ్, హిందూపురం ఎంపిగోరంట్లమాధవ్, ఉమ్మడి జిల్లాల జడ్పిచైర్మన్ బోయగిరిజమ్మ, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌మేనేజింగ్‌ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, శంకర్ నారాయణ, డా.తిప్పేస్వామి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి,సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీం అహ్మద్, రాష్ట్ర రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, ప్రభుత్వ విద్యాసలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, ఏయిర్‌పోర్టు ఇన్‌చార్జ్ సాయినాథ్, మాజీఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, పైలా నరసింహయ్య, సిడబ్ల్యూసి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ రాష్ట్ర, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## సిఎం పర్యటనతో వైకాపాలో సరికొత్త జోష్







**మొదటిపేజి తరువాయి...** తొలిసారిగా జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి భారీజనసమీకరణతో ఘన స్వాగతం పలకాలన్న ఎమ్మెల్యే ఆలోచన సఫలీకృతమైంది. పుటపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గత వారం రోజులుగా అటు పార్టీశ్రేణులతోనేకాకుండా జిల్లా కలెక్టర్, ఎస్పిలతో సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అవిశ్రాంతకృషిచేసి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఎమ్మెల్యే ప్రసంగం జరుగుతున్న ఆదా ్యంతం ముఖ్యమంత్రి ఆయన వైపే చూస్తూ ఆసక్తిగా ఆలకించడంతో పాటు పలు సందర్భాల్లో నవ్వులు చిందించడం వైకాపా శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఎమ్మెల్యే కృషికి తగ్గట్టుగానే నాయకులు జనసమీకరణలో తమవంతు పాత్రపోషించి ప్రజలను పెద్దఎత్తున సభాస్థలికి తరలించడంలో సఫలంకాగా, అధికారులు వచ్చిన ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఎక్కడా త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా మంచినీటి పాకెట్లు, వాటర్ బాటిళ్ళను అందుబాటులో ఉంచి తగిన సదుపాయాలు కల్పించారు. మొత్తానికి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన విజయవతం కావడంతో అధికారులందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి, నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, గంగిరెడ్డిపల్లి గంగాద్రి, బీడుపల్లి మాధవ రెడ్డి, లోచర్ల రాజారెడ్డి, బీడుపల్లి రంగారెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్, ఎంపిపి రెడ్డప్పరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బుచ్చయ్యగారిపల్లి గోవర్ధన్ రెడ్డి, బుక్కపట్నం ఎంపిపి శ్రీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి, నాగేంద్రకుమార్ రెడ్డి, దాల్‌మిల్‌సూరి, నాగిరెడ్డి, కేశాపురం నరేంద్రరెడ్డిలో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## అకాల వర్షానికి నేలమట్టమైన వరి పంటలు

**- రైతు కంట కన్నీరు**



నష్టపోయిన పంట



రోదిస్తున్న రైతు

**రొద్దం, నవంబర్ 7 ప్రభాతవార్త**

అకాల వర్షానికి చేతికి వచ్చిన వరి పంటలు నేలమట్టమవడంతో రైతులు కంట కన్నీరు వస్తోంది. మండల పరిధిలోని కలిపి చేరువు కట్టక్రింద సాగు చేసిన వరి పంట దాదాపు 400 ఎకరాలలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటకి రాత్రి కురిసిన అకాల వర్షానికి మొత్తమే వరి నేలమట్టం అయింది. వరి సాగు చేసిన రైతుకు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లింది. అధికారులు జిల్లా కలెక్టర్ రొద్దం మండలంలోని కలిపి గ్రామ రైతులను క లిసి వారికి జరిగిన నష్టం అంచనాలు వేసి ఆదుకోవాలని రొద్దం యంపిపి చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులను వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. క లిపి పంచాయితీ రైతులు పాత్రికేయులకు తెలియజేస్తూ చేతికొచ్చిన పంట నోటికి రాకుండా పోయిందని ఎకరాకు 50 వేల రూపాయలు పెట్టబడి పెట్టమని ఈ రోజు ఇలా జరగడం ఎవరు ఊహించలేదని ప్రభుత్వం స్పందించి వెంటనే ఉన్నతాధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు తయారు చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించుకున్నారు. నష్ట పరిహారం అందకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యం అని వేడుకొన్నారు.

## దేవాలయాల స్థలాలు మాయం

- మండల కేంద్రంలో యధేచ్ఛగా కబ్జాలు
- ఆక్రమణదారుల చేతుల్లో కొన్ని లక్షల విలువైన స్థలం
- ఫిర్యాదు చేసినా స్పందించని రెవెన్యూశాఖ



ఆక్రమణకు గురైన శ్రీరాములమ్మ దేవాలయం స్థలం

**విడపనకల్లు, నవంబర్ 7 ప్రభాతవార్త**

దేవాలయ స్థలాలపై కబ్జాదారుల కన్నుపడి కనిపించకుండానే పోతున్నాయి. మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 530-ఎ గ్రామ కంఠంలోని 0.03 సెంట్ల శ్రీరాములమ్మ దేవాలయం స్థలం ఆక్రమణలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో వున్న శ్రీరాములమ్మ గుడి స్థలంపై ప్రైవేటు వ్యక్తులు కన్నుపడి ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకుండా పోతోంది. కొన్ని లక్షల విలువ చేసే స్థలం కబ్జా చేశారు. గతంలో ఈ కబ్జాలపై ఎన్నో వివాదాలు, ఫిర్యాదులు వచ్చినప్పటికి రెవెన్యూశాఖాధికారులు మాత్రం తేలికగానే తీసుకున్నట్లు కనిపిస్తోంది. దీంతో యధేచ్ఛగా ఆక్రమణలు జరిగిపోతూనే వున్నాయి. మొదటగా తాత్కాలికంగా చిన్నపాటి షెడ్లను వేసి కొన్ని రోజుల తరువాత ఎవరూ అడ్డుచెప్పకపోవడంతో ఆ స్థలంలో శాశ్వతంగా పాతుకుపోయేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇదేమిటని అధికారులు అడిగినా ఆర్థిక, రాజకీయ పలుకుబడితో అటు వైపు కన్నెత్తి చూడకుండా జాగ్రత్త పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో స్థలాల విలువ విపరీతంగా పెరిగి పోవడంతో కబ్జాదారులు ఎంతకైనా తెగించేందుకు సిద్ధమవుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు :**

మండల వ్యాప్తంగా వున్న దేవాలయాల స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నా అధికారుల తీరు మాత్రం అనుమానాలకు తావిసో ్తంది. ఇప్పటికే పలువురు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకుండా పోతున్నారు. కనీసం దేవాలయం స్థలాలను సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసేందుకు అధికారులకు తీరిక లేదంటే అసలు ఉద్దేశ్యం ఏమిటో అర్థమవుతోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడడంతో ఆక్రమణలు పెరిగిపోతునే వున్నాయి. ప్రభుత్వ స్థలాలు కావడంతో చట్టుపక్కల వారంతా యధేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతూ నిర్మాణాలను చేపడుతున్నారు. అయినా రెవెన్యూ, పంచాయతీ అధికారులు కనీస చర్యలు తీసుకోవడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాల స్థలాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి పోతున్నాయి. కోర్టు వివాదాల సాకుతో అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఫిర్యాదు చేసినా స్పందిచని రెవెన్యూ శాఖ :**

స్వచ్ఛంధ సేవా సంస్థ కళాజ్యోతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు బివి మల్లికార్జున మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా శ్రీరాములమ్మ దేవాలయం స్థలంపై అనేక మార్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు ఇస్తున్నామని ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదన్నారు. 0.03 సెంట్ల స్థలం దేవాలయం అభివృద్ధికి చాలా అవసరముందన్నారు. అలాగే దేవాలయం స్థలం ఆక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఆలయ స్థలాన్ని పర్యవేక్షిస్తాం : తహశీల్దార్ ఈరమ్మ**

మండల కేంద్రంలోని ఆక్రమణకు గురైన దేవాలయం స్థలం గ్రామ కంఠంలోనిదని కొంత మంది ఆక్రమణదారులకు నోటీసులిస్తున్నామని, ఏదేమైనా ఆక్రమణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.